# భారీగా ఎండు గంజాయి స్వాధీనం!

- రూ.1.30 కోట్ల విలువైన 260 కిలోల గంజాయి పట్టివేత
- జిల్లాలో అక్రమ గంజాయి పై ఉక్కు పాదం
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2



2

# గంజాయి సాగు చేస్తే ప్రభుత్వ పథకాలు రద్దు

- డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, అక్టోబర్ 16, 2025 | సంపుటి-1 సంచిక-304 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily




- దారి మూసి ఇబ్బందులు పెడుతున్న రియల్టర్లు
- దారి కావాలంటే భూములు అమ్మాలంట
- చోద్యం చూస్తున్న అధికారులు
- చేతికొచ్చిన పంటలు దెబ్బతినే పరిస్థితి

# రైతుల భూములపై రాబందుల కన్ను!

## రైతుల ఉసురుతీస్తున్న అక్రమ వెంచర్ !

రియల్టర్ల లాభాపేక్ష రైతులకు ఉరి శిక్షగా మారుతుంది. ఇటు గ్రామ పంచాయతీని ముంచుతూ, అటు రైతులకు పొలాలకు వెళ్లకుండా అడ్డు గోడలు నిర్మిస్తూ, వారి పొలాలను చౌకగా కొనడానికి ఇబ్బందులు పెడుతూ, అక్రమ వెంచర్లు వేస్తూ కోట్లు గడిస్తున్నారు. నార్సింగి మండల పరిధిలోని శంఖాపూర్ లోని సర్వే నం 280, 281 లలో 2.07 ఎకరాలతో, సర్వే నం 278, 279 లలో 2.48 ఎకరాలలో కనీస నిబంధనలు పాటించకుండా 2023, 2024 సంవత్సరంలో అక్రమ వెంచర్ ను కొందరు ఏర్పాటు చేశారు. వెంచర్ ఏర్పాటుకు అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం సమ్మతి లేకుండానే డీటిసీపీ అధికారుల ఒత్తిడితో అప్పట్లో ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులు జారీ చేయగా వెంచర్ వెలిసింది. వెంచర్ లో నుంచి గ్రామ పంచాయతీకి 15 శాతం అంటే దాదాపు మూడున్నర గుంటల భూమి మార్ట్ గేజ్ చేస్తున్నామని పత్రాలలో చూపించారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి మార్ట్ గేజ్ జరగలేదు సరికదా ఆ సర్వే నంబర్లలో నుంచి ఉన్న కాలువను సైతం ఆక్రమించుకున్నారు. వెంచర్ కు వెనుక వైపున పొలాలు ఉన్న రైతులు ఇక్కడ వెంచర్ వేస్తే తమ పొలాలకు వెళ్లడానికి దారి లేక ఇబ్బందులకు గురవుతామని అభ్యంతరం తెలిపినప్పటికీ.. వెంచర్ చుట్టూ పలకలతో గోడను ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి అక్రమ వెంచర్ నిర్వాహకుల నుంచి తమకు రక్షణ కల్పించి, తమ పొలాలకు దారి ఇవ్వాలని వేడుకుంటున్నారు.

- నార్సింగి, (సిరిన్యూస్)

వివరాలు 3 లో




# పటాన్ చెరులో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు!

- నేటి నుంచి ప్రారంభం
- తరలిరానున్న 33 జిల్లాల క్రీడాకారులు
- రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తమ అదృష్టం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జీఎంఆర్

5






# మహిళలకు అండగా భరోసా సెంటర్

- సంగారెడ్డి జిల్లా భరోసా 5వ వార్షికోత్సవం
- మహిళల, బాలికల భద్రతకు సంగారెడ్డి జిల్లా భరోసా పెద్దపీట
- మహిళలు, పిల్లలు మౌనం వీడండి
- నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి
- భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

7

# ఇక పర్యవేక్షణ పక్కా

## సంగారెడ్డి డీఈఓ వెంకటేశ్వర్లు



2

# గంజాయి సాగు చేస్తే ప్రభుత్వ పథకాలు రద్దు

- డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్ 15 (సిరిన్యూస్) :** డ్రగ్స్ రహిత జిల్లాగా మెదక్ ను తీర్చి దిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలించడానికి గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక కమిటీలు వేయాలన్నారు. గంజాయి సాగు చేస్తే రైతు బంధు,ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలన్నారు. గంజాయి సాగు చేస్తే జరిగే పరిణామాలను రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల ,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ కూడళ్ల వద్ద ,మెడికల్ షాప్ లు,పరిశ్రమల వద్ద తనిఖీలు చేయాలన్నారు.జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ డాబాలు వద్ద,వివిధ రాష్ట్రాల నుంచి పరిశ్రమలకు ఉపాధి కోసం వచ్చే వారిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్ 15 (సిరిన్యూస్) :** రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడడానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల,వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక పర్యవేక్షణ పక్కా!

**పటాన్ చెరు (సిరి న్యూస్):** ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కారు సమాయత్తమవుతోంది. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాలల వరకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేసి పకడ్బందీగా పర్యవేక్షించనుంది. ప్రతి 100 పాఠశాలలకు ఒక కమిటీని నియమించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని సంకల్పించింది. ప్రాథమిక పాఠశాల స్థాయిలో సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) ప్రధానోపాధ్యాయులు, ప్రాథమికోన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), ఉన్నత పాఠశాలలకు పీజీ హెచ్ఎం సంబంధిత కమిటీలకు నాయకులుగా వ్యవహరిస్తారు. వీరికి ప్రభుత్వమే రవాణా భత్యం చెల్లిస్తుంది. కమిటీలో చోటుదక్కించుకున్న ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో పాఠాలు బోధించాల్సిన అవసరం లేదు. సర్కారు కేటాయించిన పాఠశాలలను పర్యవేక్షిస్తూ వాటి స్థితిగతులపై ఎప్పటికప్పుడు డీఈఓకు నివేదిక అందించాలి.



## కమిటీల నియామకం ఇలా

పాఠశాలల తనిఖీ కమిటీలను కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఈఓ, సీనియర్ ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయురాలు నియమిస్తారు. ప్రాథమిక స్థాయిలో ఒక్కో కమిటీలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎంతో పాటు ఇద్దరు ఎస్జీటీలు, ప్రాథమికోన్నత పాఠశాలల కమిటీలో ఎస్ఏ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, పీఈటీ, ఉన్నత పాఠశాలల కమిటీలో హైస్కూల్ హెచ్ఎం, ఏడుగురు సబ్జెక్టు టీచర్లు, ఒక పీఈటీ ఉంటారు.

ప్రాథమిక స్థాయిలో కమిటీ మౌలిక భాషా గణిత అభివృద్ధి (ఎఫ్ఎల్ఎన్)ని పరిశీలిస్తుంది. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల కమిటీలు ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమం (ఎల్ఐపీ)ని పర్యవేక్షిస్తాయి ఆయా కమిటీలు రోజు వారీగా నివేదిక రూపొందించాలి. పాఠశాలల లోటు పాట్లను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించాలి. కమిటీల నివేదిక ఆధారంగా సంబంధిత అధికారులు మార్పులు, చేర్పులు చేపట్టవచ్చు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీ కమిటీలను నియమిస్తాం. ఇప్పటికే మండల స్థాయిలో ఎంఈఓలు, కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ హెచ్ఎంల పర్యవేక్షిస్తున్నారు.

**వెంకటేశ్వర్లు,**
**డీఈఓ సంగారెడ్డి**

# భారీగా ఎండు గంజాయి స్వాధీనం!

- రూ. 1.30 కోట్ల విలువైన 260 కిలోల గంజాయి పట్టివేత
- జిల్లాలో అక్రమ గంజాయి పై ఉక్కు పాదం
- జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బందితో కలిసి డెక్కన్ టోల్ ప్లాజా, మునిపల్లి వద్ద మధ్య రాత్రి అందాజ 01:30 గంటల సమయంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి జిల్లా మీదుగా మహారాష్ట్రా వెళుతున్న ఎరుపు రంగు గల బ్రీజ కారు నెంబర్, మహీంద్రా బొల్లేరో కారు, గల వాటిని ఆపి తనిఖీ నిర్వహించగా 130ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించడం జరిగింది. దాని విలువ సుమారు రూ.1.30 కోట్లు ఉంటుంది. నిందితులను అదుపులోకి తీసుకొని, వివరాలు అడిగి తెలుసుకొనగా గంజాయి సరఫరాదారుడు రాజ్ కుమార్ చెప్పిన విధంగా చంద్రగిరి, గంజామ్ జిల్లా, ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి అక్రమ రవాణా చేస్తూ, మహారాష్ట్రలోని మాలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బంది, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.








# రైతుల భూములపై రాబందుల కన్ను!

- రైతుల ఉసురుతీస్తున్న అక్రమ వెంచర్ !
- దారి మూసి ఇబ్బందులు పెడుతున్న రియల్టర్లు
- దారి కావాలంటే భూములు అమ్మాలంట
- చోద్యం చూస్తున్న అధికారులు
- చేతికొచ్చిన పంటలు దెబ్బతినే పరిస్థితి

**నార్సింగి, అక్టోబర్ 15 (సిరిన్యూస్) :** రియల్టర్ల లాభాపేక్ష రైతులకు ఉరి శిక్షగా మారుతుంది. ఇటు గ్రామ పంచాయతీని ముంచుతూ, అటు రైతులకు పొలాలకు వెళ్లకుండా అడ్డు గోడలు నిర్మిస్తూ, వారి పొలాలను చౌకగా కొనడానికి ఇబ్బందులు పెడుతూ, అక్రమ వెంచర్లు వేస్తూ కోట్లు గడిస్తున్నారు. నార్సింగి మండల పరిధిలోని శంఖాపూర్ లోని సర్వే నం 280, 281 లలో 2.07 ఎకరాలతో, సర్వే నం 278, 279 లలో 2.48 ఎకరాలలో కనీస నిబంధనలు పాటించకుండా 2023, 2024 సంవత్సరంలో అక్రమ వెంచర్ ను కొందరు ఏర్పాటు చేశారు. వెంచర్ ఏర్పాటుకు అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం సమ్మతి లేకుండానే డీటిసీపీ అధికారుల ఒత్తిడితో అప్పట్లో ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులు జారీ చేయగా వెంచర్ వెలిసింది. వెంచర్ లో నుంచి గ్రామ పంచాయతీకి 15 శాతం అంటే దాదాపు మూడున్నర గుంటల భూమి మార్ట్ గేజ్ చేస్తున్నామని పత్రాలలో చూపించారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి మార్ట్ గేజ్ జరగలేదు సరికదా ఆ సర్వే నంబర్లలో నుంచి ఉన్న కాలువను సైతం ఆక్రమించుకున్నారు. వెంచర్ కు వెనుక వైపున పొలాలు ఉన్న రైతులు ఇక్కడ వెంచర్ వేస్తే తమ పొలాలకు వెళ్లడానికి దారి లేక ఇబ్బందులకు గురవుతామని అభ్యంతరం తెలుపగా, రైతుల రాక పోకల కోసం ఎలాంటి అంతరాయం, ఇబ్బంది లేకుండా దారిని వదులుతామని హామీనిచ్చారు. వెంచర్ చుట్టూ పలకలతో గోడను ఏర్పాటు చేసుకున్నారు. చెప్పిన విధంగానే గత కొద్ది రోజుల వరకు రైతులకు ఇబ్బందులు పెట్టలేదు. రెండో శనివారం, ఆదివారం సెలవు దినాలను ఆసరాగా చేసుకుని వెంచర్ ప్రధాన దారి వద్ద గేటును పెట్టి రైతుల రాకపోకలను నిలిపివేశారు. ఇదేమని పరిసర రైతులు వెంచర్ నిర్వాహకులు ప్రశ్నించగా మా వెంచర్, మా ఇష్టం అని, దారి వదిలే ప్రసక్తే లేదని, మీకు అంతగా ఇబ్బంది ఉంటే మీ భూములను మాకు అమ్మివేయాలని బదులు చెప్పారు. పంటలు కోతకు వచ్చాయని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట నాశనం అవుతుందని, తమపై దయ చూపాలని వేడుకోగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండి, దారి మాత్రం ఇవ్వమని దురుసుగా వ్యవహరించినట్లు రైతులు వాపోయారు. కనీసం కాలువ పై నిర్మించిన గోడను తీసివేయాలని, అక్కడి నుంచైనా తాము పొలాలకు వెళతామని అన్నా కనికరం చూపకుండా, భూములను తమకు అమ్మాలని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అధికారులు, అప్పటి పాలకవర్గం చేసిన తప్పిదాలకు తాము బలి పశువులు అవుతున్నామని, పండించిన పంట చేతికి అందకపోతే తమకు చావే శరణ్యమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దారి విషయమై కలెక్టర్ కు ప్రజావాణిలో కూడా దరఖాస్తు చేసుకున్నామని రైతులు తెలిపారు. సంభందిత అధికారులు ఇకనైనా స్పందించి అక్రమ వెంచర్ నిర్వాహకుల నుంచి తమకు రక్షణ కల్పించి, తమ పొలాలకు దారి ఇవ్వాలని వేడుకుంటున్నారు. ఈ సమస్యపై సంబంధిత గ్రామ, మండల అధికారులను వివరణ కోరడానికి ప్రయత్నించగా అధికారులు ఎవరు కూడా స్పందించలేదు.


(91)
Dated: 13-10-2025
PRAJAVANI RECEIPT
Received grievance petition from Sri J. Siddi Ram Goud.
R/o Shankapur village Narsingi Mandal
regarding land issue during the prajavani conducted in
Collectorate, Medak. Tah. Narsingi
Signature of the Receiver
కలెక్టర్ కార్యాలయము
మెదక్ జిల్లా-502 110




## దారి లేకుండా చేశారు.. జనగామ సిద్దా గౌడ్, రైతు

మాకు వెంచర్ వెనుక మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మా తాత ముత్తాతల కాలం నుంచి పొలానికి ఇక్కడి నుంచే దారిని వాడుతున్నాం. వెంచర్ వెలసినప్పుడు దారి గురించి అడిగితే దారి ఎల్లప్పుడూ ఇస్తామని మాట ఇచ్చారు. ఇప్పుడు మా పంట చేతికి వచ్చిన తర్వాత పొలానికి వెళ్లకుండా గేటును ఏర్పాటు చేసి ఇబ్బందులు పెడుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే దారి మాది అని, మీకు వెళ్ళనిచ్చే ప్రసక్తే లేదని, ఇబ్బందిగా ఉంటే మా భూమిని వారికి అమ్మాలని దురుసుగా వ్యవహరిస్తున్నారు. స్థానిక నాయకుల అండదండలతో మాకు భూమిని అమ్మేలా ఒత్తిడి తెస్తున్నారు. పొలానికి పోయే దారి లేక చేతికి అంది వచ్చిన పంట కళ్ళ ముందే నాశనం అవుతుంది. ఈ విషయమై కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశాం. మాకు దారి చూపకపోతే చావే శరణ్యం. చావనైనా చస్తాం గానీ, భూమిని అమ్మే ప్రసక్తే లేదు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని మా సమస్యను పరిష్కరించాలి.



## భూములను అమ్మమంటున్నారు.. చింతల స్వామి, రైతు

నాకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది, అందులో వరి వేశాను. నా భూమి చుట్టు పక్కల మొత్తం వెంచర్ ఉంది. పొలం చుట్టూ వెంచర్ భూమి లో పలకల తో గోడ నిర్మించి నా పొలాన్ని నిర్బంధించారు. నా పొలానికి వెళ్ళడానికి వెంచర్ లో నుంచే దారి. అక్కడి నుంచి కాలువ వెళుతోంది, కనీసం అక్కడి నుంచైనా పొలానికి వెళదాం అంటే కాలువను ఆక్రమించి అడ్డుగా గోడను నిర్మించారు. కష్టపడి పండించిన పంట, ఇప్పుడు కోతల సమయం, గోడ నిర్మించడం తో పొలం పరిస్థితి కూడా తెలియకుండా ఉంది. కనీసం కాలువ లో నుంచి వెళతామని, అడ్డుగోడ తీసివేయాలని అంటే కుదరదు అంటున్నారు. నీ పొలాన్ని ఎలా వెళతావో వెళ్ళు, లేదా భూమిని మాకు అమ్మాయమంటూ ఇబ్బందులు పెడుతున్నారు. వ్యవసాయం చేస్తూ బతుకు వెల్లడిస్తున్న మేము భూమిని అమ్మి ఎలా బ్రతకాలి. మా సమస్యను వెంటనే పరిష్కరించాలి.



# అహింసయే పరమ ధర్మము

అంతర్వాణి





హింస చేయకుండా ఉండటమే అహింస అవుతుంది. హింస అంటే కొట్టటం, నరకటం, చంపటం మాత్రమే కాదు.. తిట్టటం, దుష్ప్రచారం చేయటం, నిందలు వేయటం, ఇతరులను తమ చర్యల ద్వారా బాధించటం కూడా హింసయే. శరీరంతో గాని, వాక్కుతో గాని, మనస్సుతో గాని, సాధ్యమైనంత వరకు ఇతరులకు బాధ కలిగించకుండా ఉండటమే అహింస. ఒక్కొక్కప్పుడు ఏది హింసయో, ఏది అహింసయో చెప్పటం కూడా కష్టమే. కాయకూరలు తరిగేటప్పుడు,ఇల్లు చిమ్మేటప్పుడు, వంట చేసేటప్పుడు, నడిచేటప్పుడు ఎన్నో సూక్ష్మజీవులు చనిపోతాయి కదా. హింస చేసినట్లేనా.. ఉపన్యాసం చేస్తుంటే మాటల ఉరవడికి వేడి పుడుతుంది. ఆ వేడిలో కొన్ని సూక్ష్మజీవులు చనిపోతాయి. హింస చేసినట్లేనా.. డాక్టరు సూదితో ఇంజెక్షన్ చేసేటప్పుడు, కత్తులతో ఆపరేషన్ చేసేటప్పుడు ఎంతో బాధ. హింస చేసినట్లేనా తల్లిదండ్రులు బిడ్డల ను తిట్టి, కొట్టి మంచి మార్గంలో పెట్టాలనుకుంటారు. హింస చేసి నట్లేనా.. ఇదంతా హింస క్రిందకు రాదు. అలాగే యజ్ఞాలలో పశుహింస, యుద్ధాలలో శత్రు నాశనం హింస క్రిందకు రాదు.

అయితే "స్వార్థంతో చేసే హింస యే.. హింస". సొమ్ముల కోసం దొంగలు గొంతు పిసికి చంపితే హింస అవుతుంది. మత కల్లోలాలు రెచ్చగొట్టి రాజకీయ నాయకులు చేసేది హింస అవుతుంది. ఉగ్రవాదులు బాంబులు పెట్టి అమాయకులను చంపితే హింస అవుతుంది. అందుకే ఇళ్ళు తగలబెట్టిన వారిని ఆతతాయినులు అంటారు. మరి హనుమంతుడు ఒకటీ రెండు కాదు మొత్తం లంకా నగరాన్నే తగులబెట్టాడు. ఆయ నను దేవుడుగా పూజిస్తున్నాం కదా! ధర్మ రక్షణ కోసం చేసిన ప్పుడు అది హింస కాదు. శ్రీ కృష్ణుడు, శిబి చక్రవర్తి, రంతిదేవుడు, గౌతమ బుద్ధుడు మొదలైన వారి గురించి నేటి యువతరం తీసుకోవాలి! ఆ మహనీయుల అడుగుజాడల్లో నడవాలి. ఉత్తమ సంస్కార పౌరులుగా రూపొందాలి!

**అహింసా సత్య మక్రోధః**
**త్యాగః శాంతి రపై శునం।**
**దయా భూతేష్వ లోలుప్త్వం**
**మార్దవం హ్రీర చాపలం॥**

హింస చేయకుండా ఉండటమే అహింస. హింస అంటే కొట్టటం, నరకటం, చంపటం మాత్రమే కాదు.. తిట్టటం, దుష్ప్రచారం చేయటం, నిందలు వేయటం, ఇతరులను తమ చర్యల ద్వారా బాధించటం కూడా హింసయే. శరీరంతో గాని, వాక్కుతో గాని, మనస్సుతో గాని, సాధ్యమైనంత వరకు ఇతరులకు బాధ కలిగించకుండా ఉండటమే అహింస. ఒక్కొక్కప్పుడు ఏది హింసయో, ఏది అహింసయో చెప్పటం కూడా కష్టమే. కాయకూరలు తరిగేటప్పుడు, చిమ్మేటప్పుడు, వంట చేసేటప్పుడు, నడిచేటప్పుడు ఎన్నో సూక్ష్మజీవులు చనిపోతాయి. హింస చేసినట్లేనా.. నేను ఉపన్యాసం చేస్తుంటే మాటల ఉరవడికి వేడి పుడుతుంది. ఆ వేడిలో కొన్ని సూక్ష్మజీవులు చనిపోతాయి. హింస చేసినట్లేనా.. డాక్టరు సూదితో ఇంజెక్షన్ చేసేటప్పుడు, కత్తులతో ఆపరేషన్ చేసేటప్పుడు ఎంతో బాధ. హింస చేసినట్లేనా".

తల్లిదండ్రులు బిడ్డలను తిట్టి, కొట్టి మంచి మార్గంలో పెట్టాలనుకుంటారు. హింస చేసినట్లేనా.. ఇదంతా హింస క్రిందకు రాదు. అలాగే యజ్ఞాలలో పశుహింస, యుద్ధాలలో శత్రు నాశనం హింస క్రిందకు రాదు.

అయితే "స్వార్థంతో చేసే హింసయే.. హింస". సొమ్ముల కోసం దొంగలు గొంతు పిసికి చంపితే హింస అవుతుంది. మత కల్లోలాలు రెచ్చగొట్టి రాజకీయ నాయకులు చేసేది హింస అవుతుంది. ఉగ్రవాదులు బాంబులు పెట్టి అమాయకులను చంపితే హింస అవుతుంది. అందుకే ఇళ్ళు తగలబెట్టిన వారిని ఆతతాయినులు అంటారు. మరి హనుమంతుడు ఒకటీ రెండు కాదు మొత్తం లంకా నగరాన్నే తగులబెట్టాడు. ఆయనను దేవుడుగా పూజిస్తున్నాం కదా! ధర్మ రక్షణ కోసం చేసినప్పుడు



అది హింస కాదు.

ఒకడు ఎవరినైనా హత్య చేస్తే ఉరిశిక్ష పడుతుంది. అదే యుద్ధంలో శత్రుసేనలను చీల్చిచండాడిన వాడికి పరమ వీరచక్ర బిరుదు నిచ్చి సత్కరిస్తాం. 18 రోజులలో 18 అక్షౌహిణుల సైన్యాన్ని సర్వనాశనం గావించిన శ్రీకృష్ణుని భగవంతునిగా పూజిస్తాం. మరి ఆయన అహింసా మూర్తి ఎలా అయ్యాడు.. ఈ జగత్తంతా విరాట్ పురుషుని శరీరం. ఆ శరీరంలో కౌరవులనే ఒక అంగం కుళ్ళి చెడిపోయింది. అది సంధులు, రాయబారాలు, రాజీలు అనే మందులతో తగ్గే జబ్బు కాదు. ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. మంచి కాంపౌండరు కావాల్సి వచ్చింది. అందుకు అర్జునుడే తగిన వాడని నిశ్చయించి జగద్ వైద్యుడైన శ్రీకృష్ణుడు చక్కగా ఆపరేషన్ నిర్వహించాడు. చెడిపోయిన.. కుళ్ళి పోయిన అంగాన్ని తీసివేసి మిగిలిన దేహాన్ని ఆరోగ్యంగా ఉంచాడు. అందుకే శ్రీకృష్ణుడు అహింసా వాది అయ్యాడు.

భయంకరమైన అంగులీమాలుడనే రాక్షసుడు ఎదురు పడినా నిర్భయంగా నిలిచి తన ప్రశాంత వదనంతో అతడిలో మార్పు తెచ్చిన మహాత్ముడు బుద్ధుడు. అహింసయే పరమ ధర్మమని బోధించిన మహాత్ముడు. ఈనాడు ఎక్కడ చూచినా హింసా ప్రవృత్తియే.. రాజకీయం అంతా హింసామయం. వినోదాన్నందించే సినిమాలు హింసామయం. ఇప్పుడు టి.వి. లలో ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ కుట్రలు కుతంత్రాలు మోసాలు హింసలతో నిండిపోయాయి. దైవానికి దగ్గర కావాలంటే అహింసా మార్గంలో ప్రయాణించాలి.సంపాదించుకున్న పుణ్యఫలం వ్యర్థం కాకుండా ఉండాలంటే అహింసయే పరమ ధర్మం. మన సనాతన ధర్మం లో త్యాగ పురుషులకు కొదవే లేదు. డేగ నుండి పావురాన్ని రక్షించ డం కోసం తనతొడ భాగం నుండి కొంత మాంసాన్ని కోసిచ్చిన శిబి చక్రవర్తి దానశీలతను, నలభై రోజుల ఉపవాసం అనంతరం తనకు లభించిన ఆహారాన్ని చివరికి నీటిని సైతం పేదవాడి కి

ధారపోసిన రంతిదేవుడి అహింసా వ్రతాన్ని, మనం మరువరాదు. ఆ అహింసా మూర్తులను ఆదర్శంగా తీసుకోవాలి. వారి మార్గం లో మనం నడవాలి. సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి.



"సాహిత్య కళా విభూషణ్"
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
**చౌదూరి నరసింహారావు**
ఆధ్యాత్మిక, సామాజిక విశ్లేషకులు









# పటాన్చెరులో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు!

- నేటి నుంచి ప్రారంభం
- తరలిరానున్న 33 జిల్లాల క్రీడాకారులు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు (సిరి న్యూస్) :** నేటి నుండి 18 వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జీ ఎఫ్) రాష్ట్ర స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలకు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా నిలవబోతోంది. స్వతహాగా క్రీడాకారులు, క్రీడల పట్ల అత్యంత శ్రద్ధ కనబరిచే పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు మైత్రి మైదానాన్ని సిద్ధం చేశారు. సొంత నిధులతో క్రీడా పోటీలతో పాటు, క్రీడాకారులకు ఉచిత వసతి, భోజనం, ట్రోఫీలు, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. 33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది శిక్షకులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడ సంబరాలు పాల్గొనబోతున్నారు. మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా వాలీబాల్ కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని స్కూల్ గేమ్స్ వెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తమ అదృష్టం

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు నియోజక వర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో మొట్ట మొదటి సారి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్ చెరు ను వేదికగా నిలపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తో పలుమార్లు చర్చించిన అనంతరం తమకు ఈ అవకాశం లభించింది. పటాన్ చెరు లో మొట్ట మొదటి సారి జరగబోతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు రావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. అతి త్వరలో మహిళల కబడ్డీ జాతీయ పోటీలకు పటాన్ చెరు వేదికగా నిలవబోతుందని తెలియజేసేందుకు సంతోషకరంగా ఉందన్నారు. నియోజకవర్గం లోని ప్రతి క్రీడాకారుడిని రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.




### వ్యాయామ ఉపాధ్యాయులకు ట్రాక్ సూట్లు పంపిణీ

రేపటి నుండి పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా ప్రారంభం కానున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను పురస్కరించుకొని వ్యాయామ ఉపాధ్యాయుల కు సొంత నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్ సూట్లను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. 33 జిల్లాల నుండి క్రీడాకారులు పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు.







# మాజీ ఉపసర్పంచ్ రమేష్ మృతి బాధాకరం

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

**చిన్నశంకరంపేట అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** మండలంలోని మడుర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగుల రమేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ నిన్న ఉదయం మృతి చెందారు విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి మాడుర్ గ్రామానికి చేరుకొని గంగుల. రమేష్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. గంగుల రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వీరితోపాటు తాజా మాజీ జెడ్పిటిసి మాధవి, మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు బందు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ లు కుమార్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, రంగారావు, నర్సమ్మ, లచ్చపతి, మండల నాయకులు బండారు స్వామి, బందెల ప్రభాకర్, బాగారెడ్డి రవీందర్ రెడ్డి, పడాల శ్రీనివాస్, రమేష్, యేమ చంద్రం, వేణు గౌడ్,సత్యం,శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంజేపీ విద్యార్థుల ఎంపిక



**కౌడపల్లి అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని తునికి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , జూనియర్ కాలేజీ, చెందిన ఇద్దరు విద్యార్థులు (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ( ఎస్ జీ ఎఫ్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో రాష్ట్ర స్థాయి ఎంపికకు అర్హత సాధించారు. అండర్-17 కబడ్డీ విభాగంలో పరుశురాం కబడ్డీ, వాలీబాల్ విభాగంలో హేమంత్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఆర్‌సీఓ గౌతమ్ కుమార్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాలు టి. హరిబాబు , పీడీ అంజలి , పి.ఇ.టి. కార్తీక్ , పి శేఖర్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పేదలకు ఉచిత వైద్య శిబిరం




**శివంపేట అక్టోబర్ 15 ( సిరి న్యూస్) :** శివంపేట్ మండలం దాంతన్ పల్లి గ్రామంలో ఆర్ వి ఎం హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్ మాజీ ఉప సర్పంచ్ ములుగు నాగేశ్వరావు డాక్టర్స్ శుభం, సౌమ్య, సింధు, మాట్లాడుతూ 250 మంది పేషెంట్లను చూడడం జరిగిందని అన్నారు బీపీ షుగర్ అలాంటి సమస్యలను కూడా పరిష్కరించామని అన్నారు మానస్ మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రకాష్ మరియు గ్రామస్తులు నర్సింలు, శివకుమార్, శ్రీనివాస్, మధు మరియు తదితరులు పాల్గొన్నారు

# కాలనీ సమస్యలు తీర్చాలి

- పంచాయతీ ఈఓకు వినతిపత్రం కాలనీ వాసులు



**చేగుంట అక్టోబర్ 15,సిరి న్యూస్) :** చేగుంట పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో రోడ్లు, వర్షాలతో అధ్వానంగా మారడంతో, నడవడానికి ,వెకిల్స్ పోవడానికి ఇబ్బందిగా మారడంతో పాటు, విధి లైట్లు లేక చీకట్లలో నడవడానికి కష్టంగా మారింది దీనికి తోడు పాములు తిరుగుతున్నాయి,రోడ్లకు ఇరువైపుల గడ్డి,పిచ్చిమొక్కలు పెరిగాయని, కాలనీ వాసులు గ్రామపంచాయతీ ఈఓవెంకటేశం ను కలసి విన్నవించుకోవడం తో పంచాయతీ ఈఓ వెంటనే స్పందించి రోడ్లపై మొరం,లైట్లు వేయిస్తానని,రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను, గ్రాస్ కట్టారతో తీసివేయిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆకుల సుఖేందర్,తుమ్మ యాదగిరి, చౌడం కిషన్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**చేగుంట అక్టోబర్ 15 (సిరి న్యూస్) :**చేగుంట పట్టణానికి చెందిన వడ్డే యాదగిరి తల్లి మరణించిన విషయం తెలుసుకొని ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం, బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర యాదగిరి, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్,నాయకులు సోమ సత్యనారాయణ, జర్నల్ సింగ్, సిరివెరి లక్ష్మి ,బయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





**చేగుంట అక్టోబర్ 15,సిరి న్యూస్) :** చేగుంట మండల పరిదిలోని వడియారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎస్జిఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 వాలీబాల్ క్రీడల్లో బాల,బాలికల విభాగంలో 10వ తరగతి విద్యార్థిని పులి అర్చన , బాలుర విభాగంలో సిహెచ్ తరుణ్,రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలావతి. పిడి నాగరాజు తెలిపారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాల నుండి విద్యార్థులు, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను ఎంపిక కావడానికి కృషి చేసిన పాఠశాల పిడి నాగరాజుకు ప్రత్యేక అభినందలు తెలియజేస్తూ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.







# మహిళలకు అండగా భరోసా సెంటర్

- సంగారెడ్డి జిల్లా భరోసా 5వ వార్షికోత్సవం
- మహిళల, బాలికల భద్రతకు సంగారెడ్డి జిల్లా భరోసా పెద్దపీట
- మహిళలు, పిల్లలు మౌనం వీడండి
- నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి
- భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** మహిళలు, బాలల రక్షణ కోసం ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ 28-సెప్టెంబర్-2025 నాటికి విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పోక్సో, అత్యాచార కేసులలో మహిళలు, బాలలకు మానసిక, చట్టపరమైన సహాయం అందించడంలో, న్యాయ సలహాలు ఇవ్వడంలో భరోసా సెంటర్ కీలకపాత్ర పోషించిందని, సిబ్బంది సేవలను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ డిజిపి ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో 28-సెప్టెంబర్-2020 న ప్రారంభమైన భరోసా సెంటర్ గడిచిన ఐదు సంవత్సరాలు పోక్సో, అత్యాచార కేసులలో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలందిస్తూ, జిల్లా ప్రజల మన్ననలు పొందడం జరుగుతుంది అన్నారు. భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ.., సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సలర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో, అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్, కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను ఎస్పీ కొనియాడారు. భరోసా సేవలు: గడిచిన 5 సంవత్సరాల నుండి ఇప్పటివరకు నమోదైన 657 పోక్సో మరియు అత్యాచార కేసుల్లో మెడికల్, లీగల్ సేవలను అందించడంతో పాటు 407 కేసులలో రూ:1,73,59,500 కాంపెన్సేషన్, 24 మందికి మిషన్ వాత్సల్య స్కాలర్ షిప్ రూ: 6,40,0000, తక్షణ పరిహారంగా డి.ఎల్.ఎస్.ఎ నుండి ఒక లక్ష రూపాయలను, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ క్రింద 50 మందికి రూ: 2,83,000 ఇప్పించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాలలలో తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని ఎస్పీ అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో కోఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా పోలీసు శాఖ నుండి ఎల్ల వేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా నోడల్ అధికారి, అదనపు.ఎస్పీ రఘునందన్ రావ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ఎస్ఐ పూలబాయ్, జిల్లా ఇన్స్పెక్టర్స్ భరోసా కోఆర్డినేటర్ దేవ లక్ష్మీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్ లో అశోక్ వేములపల్లి ఫ్లోర్ ప్రారంభం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** ఐఐటి హైదరాబాద్ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో (సిఎస్సి) అశోక్ వేములపల్లి ఫ్లోర్ ను ప్రారంభించారు. ఇది ఆవిష్కరణ, పరిశోధన సాంకేతికతలో ప్రపంచవ్యాప్త శ్రేష్ఠత వైపు సంస్థ ప్రయాణంలో ఒక మైలురాయి క్షణాన్ని గుర్తుచేస్తుంది. పరిశ్రమ, సాంకేతికతకు తన భర్త దార్శనిక సహకారాన్ని జరుపుకుంటూ, సునీత వేములపల్లి ఉదార మద్దతుతో ట్రైజియో టెక్నాలజీస్ వ్యవస్థాపకురాలు అశోక్ వేములపల్లి గౌరవార్థం ఈ అంతస్తుకు పేరు పెట్టారు. ఐఐటిహెచ్ కి దాతల సహకారం కేవలం దాతృత్వాన్ని మాత్రమే కాకుండా, భవిష్యత్తు కోసం ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడానికి విద్యావేత్తలు, పరిశ్రమల మధ్య ఉమ్మడి దృక్పథాన్ని సూచిస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వేములపల్లి దంపతులు, ఐఐటిహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, డీన్ పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సంబంధాల ప్రొఫెసర్ మహేంద్రకుమార్ మాధవన్ సి ఎస్ సి విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆంటోనీ ఫ్రాంక్లిన్ హాజరయ్యారు. ప్రారంభోత్సవం తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలోఅశోక్ వేములపల్లి విద్యార్థులు, అధ్యాపకులతో ముచ్చటించారు, తన వృత్తిపరమైన ప్రయాణం, వ్యవస్థాపక అంతర్దృష్టులను పంచుకున్నారు. ట్రైజియో టెక్నాలజీస్ వ్యవస్థాపకుడిగా, ఆయన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ పెట్రోకెమికల్ పరిశ్రమ కోసం ఇంజనీరింగ్ సొల్యూషన్స్, బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీలలో మార్గదర్శక పనిని నడిపించారు-ఇవన్నీ ఐఐటిహెచ్ యొక్క పరిశోధన సరిహద్దులతో లోతుగా ప్రతిధ్వనించే రంగాలలో ఉన్నాయి. ఈ సందర్భంగా ఐఐటిహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, ఈ క్షణం కేవలం ఒక సహకారం కంటే ఎక్కువను సూచిస్తుంది - ఇది దృష్టి, ఉద్దేశ్యం యొక్క కలయికను సూచిస్తుంది. వేములపల్లి కుటుంబం యొక్క నిబద్ధత పరిశ్రమ నుండి వచ్చిన నాయకులు సాంకేతిక ఆవిష్కరణ, ప్రపంచ ప్రభావాన్ని వేగవంతం చేయడానికి విద్యా సంస్థలను ఎలా శక్తివంతం చేయగలరో ఉదాహరణగా చూపిస్తుంది. సిఎస్సి అధిపతి ప్రొఫెసర్ ఆంటోనీ ఫ్రాంక్లిన్ మాట్లాడుతూ అశోక్ వేములపల్లి ఫ్లోర్ విభాగానికి అందించిన ఈ సహకారం వాస్తవ ప్రపంచ సమస్యలతో అనుసంధానించబడిన కంప్యూటింగ్ పరిశోధనను పెంపొందించే అధునాతన ప్రయోగశాల, సహకార స్థలాన్ని స్థాపించడంలో మాకు సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో సునీత వేములపల్లి తన భావాలను వ్యక్తపరుస్తూ, ఐఐటిహెచ్ తన స్ఫూర్తిదాయకమైన ప్రయాణానికి దోహదపడే అవకాశాన్ని ఇచ్చినందుకు నేను, నా భర్తకు చాలా కృతజ్ఞతలు. ఈ చౌరవ కేవలం గుర్తింపు గురించి కాదు ఇది ఆవిష్కరణలను పెంపొందించడం, యువ మనస్సులకు మద్దతు ఇవ్వడం మరియు అతని జీవితపు పని, విలువలను ప్రతిబింబించే సాంకేతిక పురోగతి వారసత్వాన్ని కొనసాగించ బడుతుందన్నారు.





# ఎంఎస్పీ బోనస్ చెల్లింపునకు సిద్ధం

**మెదక్ అక్టోబర్ 15 (సిరిన్యూస్) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,సిఎస్ రామకృష్ణా రావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై బుధవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు,వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశనం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కి కలెక్టరెట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీ ఓ లు, సివిల్ సప్లై , మార్కెటింగ్ అధికారులు హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... వరి పంట వినియోగం తెలంగాణలో ఎక్కువగా ఉందని,ఖరీఫ్ ప్రొక్యూర్మెంట్ ఎక్కువగా

- **దేశంలోనే పెద్దఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ**
- **కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**
- **ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

ఉంటుందన్నారు. ఇందుకొరకు అధికారులు అప్రమత్తం గా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లు చేసుకో




వాలని,రవాణా సమస్యలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో గన్నీ,ప్యాడీ క్లీనర్లు,తేమ కొలిచే మిషన్లు,ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు తదితరాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైతే పై అధికారులను గాని సంబంధిత మంత్రులను గాని సంప్రదించాలని సూచించారు గత రెండు పంటల కొనుగోలు కేంద్రాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదే తరహాలో ఇప్పుడు కూడా కొనుగోలు జరిగేలా చూడాలని కోరారు. మిల్లర్లు సమస్యలు సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఎంఎస్పీ, బోనస్ అందించడానికి సిద్ధంగా ఉందని,అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ట్యాబ్ ఎంట్రీ జరిగేలా చూడాలని ఆదేశించారు. క్వాలిటీ ప్రకారం కొనుగోలు జరగాలని,ఎఫ్సిఐలతో పాటుగా ప్రైవేట్ గోడౌన్ లను అవసరాన్ని బట్టి వినియోగించుకోవాలని సూచించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, దేశంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని, ఇప్పటి వరకు పద్ధతి ప్రకారం, ఎలాటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని, అదే విధంగా ఇప్పుడు కూడా సక్రమంగా ఏ రోజుకారోజు ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు చేయడంలో సమస్యలు లేకుండా అవసరాన్నిబట్టి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవాలని, అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆర్డీవోలు,సివిల్ సప్లై,మార్కెటింగ్ తదితర శాఖ ల అధికారులతో సమీక్షించి. జిల్లాలో పూర్తి స్థాయి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలన్నారు. ప్రతీ కేంద్రం లో కనీస మౌలిక వసతులతో పాటు.సరిపడా గన్ని బ్యాగ్ లు, టార్పాలీన్, తేమ కొలిచే యంత్రాలు మొదలగునవన్నీ అందుబాటులో పెట్టుకోవాలన్నారు.ఆర్డీవో లు, తహసీల్దార్ లు, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ.సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీవీఆర్ఐటీ కళాశాలలో

# బీవీ రాజు జయంతి



**నర్సాపూర్, అక్టోబర్ 15 (సిరి న్యూస్):** విష్ణు విద్యా సంస్థల వ్యవస్థాపకులు పద్మభూషణ్, పద్మశ్రీ డాక్టర్ బి వి రాజు 105వ జన్మదిన వేడుకలు బుధవారం నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు జయంతి సందర్భంగా కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ విష్ణు రాజు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ బీవీ రాజు విద్యాసంస్థలు అనే మొక్కగా ప్రారంభమై నేటి మహా వృక్షముగా ఎదగమని అన్నారు బి వి రాజు చేసిన సేవలు గుర్తు చేశారు సిమెంట్ పరిశ్రమ విద్యాసంస్థలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారని శ్రీ విష్ణు విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం 20,000 మంది విద్యార్థులు చదువుతున్నారు 4000 మంది బోధన ఉపాధ్యాయులు 3,000 మంది బోధనేతర సిబ్బంది పని చేస్తున్నారు అని అన్నారు..కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు అనంతరం బోధనేతర సిబ్బందికి బట్టల పంపిణీ అనాధ ఆశ్రమంలో నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె వివిధ విభాగాల అధిపతులు డీన్స్ అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు



# అదృశ్యమై చెరువులో తేలి



**చేగుంట అక్టోబర్ 15,సిరి న్యూస్) :** ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన వ్యక్తి చెరువులో శవమై తేలిన ఘటన చేగుంట మండలంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొలంపల్లికి గ్రామానికి చెందిన ఎరుకల ప్రవీణ్(30) సోమవారం నుంచి కనిపించకుండా పోయాడు. మంగళవారం నాడు ప్రవీణ్ భార్య ఎరుకల కావేరి స్థానిక చేగుంట పోలీస్ స్టేషన్లో తన భర్త కనిపించడం లేదని పిర్యాదు చేసారు, అనంతరం పోలీసులు మిస్సింగ్ కేసు గా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,బుధవారం ఉదయం స్థానిక చెరువులో ఎరుకల ప్రవీణ్ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ప్రవీణ్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



# అబ్దుల్ కలాం జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరు లో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**పటాన్ చెరు, అక్టోబర్ 15, (సిరి న్యూస్) :** అత్యంత సామాన్య కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి.. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడం తో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్ గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తి దాయకమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణ పరిధి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణం లోనే ఆయన కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాలను తరిమి కొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకం పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**మెట్టు కుమార్ యాదవ్, మాదిరి ప్రిథ్వీరాజ్ లు సైతం :**

ఇదిలా ఉంటే స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్ లు సైతం డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో పాల్గొని వేరు వేరు గా పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



# పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త వహించాలి

- అడిషినల్ కలెక్టర్ చంద్రశేఖర్

**ఝరాసంగం అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** రైతులు పశువులకు రోగాలు రాకుండా అవగాహన పెంచుకుని ముందు జాగ్రత్త వహించాలని సంగారెడ్డి జిల్లా అడిషినల్ కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఝరాసంగం మండల పరిధిలోని కమాల్పల్లి గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ సంగారెడ్డి జిల్లా వారి అద్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులలో రోగ నిరోధకశక్తి పెంచడానికి గాలికుంటు టీకాలు వేయించాలన్నారు. రైతులు పశువైద్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సంగారెడ్డి జిల్లా ఆనిమల్ హాస్బెండరీ జేడీ వసంతకుమారి మాట్లాడుతూ గేదెలకు సెక్సో క్రోమోజోమ్ వేయించడం వల్ల 90 శాతం ఆడ దుడ్డెలు పుడుతాయని10 శాతం మాత్రమే మగ దుడ్డెలు పుడుతాయన్నారు. ఈ ఇంజక్షన్ వేయించిన రైతు నుండి 250 రూపాయలు ఫీజు తీసుకుంటారని ఒకవేళ మగ దుడ్డె పుడితే ఆ మొత్తాన్ని రైతుకు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఛర్మరోగం (లంపింగ్ డిసీజ్ ) వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తిచేయడం జరిగిందన్నారు. పశువులకు ఛర్మరోగం వచ్చినా ఆయుర్వేదం పద్దతిలో రోగాన్ని తగ్గించవచ్చన్నారు. ఐయస్‌డీసీ ఏడీ జితేందర్‌రెడ్డి, ఏడీలు వర్మ, ప్రభాకర్, మండల పశువైద్యాధికారులు హర్శవర్ధన్ రెడ్డి, సునీల్‌దత్, ఎంపీడీఓ మంజుల, నాయకులు హన్మంత్‌రావు పాటీల్, కేతకీ ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# 200 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన లిఖిత




**వెల్దుర్తి అక్టోబర్ 15, ( సిరి న్యూస్) :** మెదక్ కేంద్రంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 200 మీటర్ల పరుగు పందెం యందు వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి విద్యార్థిని సదాల లిఖిత జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రస్థాయిలో కూడా అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానం లో నిలవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలియజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన సదాల లిఖితను ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మద్యం టెండర్లకు 18 వరకే గడువు

- జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి




**మెదక్ అక్టోబర్15 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం దుకాణాలకు అన్నింటికీ గాను బుధవారం వరకు 276 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.ఈనెల 18 దరఖాస్తులకు చివరి తేదీ కనుక సాయంత్రం 5:00 గంటల లోపు వచ్చిన దరఖాస్తులుమాత్రమే స్వీకరించబడుతయన్నారు. దరఖాస్తుదారులు ముందుగానే వచ్చి దరఖాస్తులు వేయవలసిందిగా సూచించారు.

# ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు వల్ల ఘోర రోడ్డు ప్రమాదం



**చిలిపిచెడ్, అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** చిలిపిచెడ్ మండలం సోమక్కపేట గ్రామానికి చెందిన వారి ఇద్దరూ వ్యక్తులకు గాయాలయ్యాయి , వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రహీం గూడా తండాకి చెందిన వ్యక్తి మరణించడం జరిగింది. రైతులు వ్యవసాయ పనులు చేసుకుని ఇంటికి వెళ్తుండగా ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వస్తుండగా ప్రమాదం జరిగింది. 7 గంటల సమయంలో సిల్లంపల్లి వంతెన వద్ద జరిగింది.




# ధాన్యం సేకరణకు విస్తృత ఏర్పాట్లు

■ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** ఖరీఫ్ 2025-26 వానాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ఆదేశించారు. ఖరీఫ్ 2025-26- ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయా జిల్లాల కలెక్టర్లు కు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధి కారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి, జిల్లా పౌరసరఫరాల శాఖ, వ్యవ సాయశాఖ , సహకారశాఖ, గ్రామీణాభివృద్ధి అధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ముందుగా హార్వెస్టర్ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయరాదని, ప్రతి మండలం, నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లు నియమించాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, వాతావరణ శాఖ రిపోర్టులను కేంద్ర నిర్వాహకులకు తెలియజేయాలనిఅన్నారు . జిల్లాలో వరి కొనుగోలు కంట్రోల్ రూమ్ , టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాల నుండి ధాన్యం రాకుండా ఇంటర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓపీఎంఎస్ వ్యవస్థలో మిల్లుల ట్యాగింగ్ పనులు పూర్తి చేయాలని, పిపిసి సెంటర్ల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో తాగునీటి వసతులతో పాటు విద్యుత్ సౌకర్యం రైతుల విశ్రాంతి కోసం షెడ్ల ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులు సరియైన తేమ శాతం ఉండేలా చూడడంతో పాటు ధాన్యం తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. తార్పాలిన్లు, ఆటోమేటిక్ వరి శుభ్రపరచే యంత్రాలు, పెద్ద,చిన్న వరి క్లీనర్లు, ధాన్య కొలమాన పరికరాలు, తేమ కొలిచే మీటర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, పొట్టు తొలగించే యంత్రాలు, ఫీల్డ్ తూకం యంత్రాలు, మొబైల్ ఎండబెట్టే యంత్రాలు వంటి మౌలిక వసతులు కేంద్రాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎం సివిల్ సప్లై అధికారి అంబదాస్ రాజేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, పి.డి డిఆర్డిఏ జ్యోతి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు దీపిక, ప్రతిభ, తూనికలు కొలతల శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో కళాశాలలో

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో నేషనల్ గ్రీన్ కోర్ వారి సౌజన్యముతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాల ఎకో క్లబ్, వివిధ విభాగాలు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ల సహకారముతో ఎకో బజార్ (ఫుడ్ ఫెస్టివల్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీ వాణి ముళ్లపూడి మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల పర్యావరణంలో కాలుష్యం ఏర్పడుతు న్నదని, భారతదేశంలో ప్రతి ఒక పండుగకు పర్యావర ణముతో సంబంధం ఉందని, ఆ పండుగలను పర్యావర ణానికి హాని జరగకుండా జరుపుకోవాలని, అప్పుడే పర్యావరణ సమతుల్యత ఏర్పడి వృక్ష, జంతు, జీవ రాశికి ఎటువంటి ప్రమాదం ఏర్పడదని తెలిపినారు. అదేవిధంగా దీపావళి పండుగ ప్రాధాన్యతను, దీపావళిలో ఉపయోగించే వస్తువులను ఏ విధంగా పర్యావరణానికి హాని కలగకుండా ఉపయోగించు కోవచ్చు తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఎకో బజార్ ప్రధాన కోఆర్డినేటర్ సీమా కుమార్ మాట్లాడుతూ మనం వాడే ఆహార పదార్థాలన్నీ ఆరోగ్యానికి కలిగించే టివి అని, కావున మన ఆహారములో తృణధాన్యాలు, ఆకుకూరలు ఎక్కువగా ఉండేటట్లు చూడాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని తెలిపినారు. అనంతరం తారా కళాశాలలో తెలంగాణ రుచులతో, తృణధాన్యాలతో ఆరోగ్యానికి హాని చేయని వంటకాలతో కూడిన స్టాల్స్ ను సందర్శించినారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు జొన్నలు, రాగులు, తృణ ధాన్యాలు, సాంప్రదాయ వరి బియ్యంతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించడం జరిగింది. ఈ ఫుడ్ ఫెస్టివల్లో విద్యార్థులు స్టాళ్లను ఏర్పాటు చేసి, వివిధ వంటకాలతో ఎకో బజార్లో అమ్మినారని, దీనివల్ల విద్యార్థులలో ఆరోగ్యముపై అవగాహన పెరగడమే కాకుండా, వ్యాపార నైపుణ్యాలు పెరిగే అవకాశం ఉందని తెలిపినారు. అనంతరం పర్యా వరణానికి హాని కలుగ నటువంటి వర్మీ కంపోస్ట్ తయారీ, వ్యర్థ పదార్థాలతో వివిధ వస్తువుల తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాలతో రీసైకిలింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగని వస్తువుల తయారీ, మనము నిత్యం ఉపయోగించే టూత్ బ్రష్, మహిళలు ఉపయోగించే



క్రీముల తయారీ విధానాలను విద్యార్థిని విద్యార్థులకు వర్క్ షాప్ లో భాగంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ ఫౌండేషన్ ప్రాజెక్ట్ హెడ్ రాధిక యశ్వంత్, ఎకో బజార్ కోఆర్డినేటర్ చైతన్య, విశ్వ ఫౌండేషన్ సభ్యులు అఖిలేష్, లక్ష్మి, అన్వేష్, రాకేష్, ప్రత్యూష, విష్ణు ప్రియ, కళాశాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ సోఫియా రాణి, కళాశాల అధ్యాపక బృందము, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి అధికారి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్, అకాడమిక ఆఫీసర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

- అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి
- నీలం మధు ముదిరాజ్
- పటాన్ చెరు లో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం
- కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ

**పటాన్ చెరు, అక్టోబర్ 15, (సిరి న్యూస్) :** కార్యకర్తలు, మండల, బ్లాక్ స్థాయి అధ్యక్షుల అభీష్టం మేరకే సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రామ చంద్ర పురం, అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హోటల్ లో ఏఐసీసీ అబ్జర్వర్ సజరిత లైత్ ప్లాంగ్, పీసీసీ అబ్జర్వర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు, ల ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయడం శుభ పరిణామన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలు, బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర్ణంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన మనమంతా కలిసి పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఆలం ఖాన్, గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, శశికళ యాదవరెడ్డి, ఐ ఎన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..






# పటాకుల అక్రమ రవాణా..?

- విజిలెన్స్ అధికారుల దాడి
- రెండు డీసీఎం వ్యాన్లు స్వాధీనం
- హత్నూర మండలం రెడ్డిపాలెం గ్రామంలో సంచలనం

**హత్నూర, అక్టోబర్ 15,(సిరి న్యూస్) :** హత్నూర మండలం రెడ్డిపాలెం గ్రామంలో బుధవారం అనుమానాస్పదంగా పటాకులు తరలిస్తున్న రెండు డీసీఎం వ్యాన్లను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. గ్రామంలోని పట కుల గోదాం వద్ద నిలిపి ఉన్న వాహనాలను అధికారులు తనిఖీ చేయగా, అందులో భారీ మొత్తంలో పటాకులు ఉన్నట్లు గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, పటాకులు దీపావళి సందర్భంగా విక్రయాల కోసం పెద్ద మొత్తంలో నిల్వ చేసి, అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. విజిలెన్స్ అధికారులు వెంటనే వాహనాలను , పటాకులను స్వాధీనం చేసుకుని హత్నూర పోలీసులకు అప్పగించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పటాకుల మూలం ఎక్కడ నుండి వచ్చాయో, వాటిని ఎక్కడికి తరలిస్తున్నారో, ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉందో తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, "గత కొన్ని రోజులుగా రాత్రివేళల్లో ఆ ప్రాంతంలో అనుమానాస్పద వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. విజిలెన్స్ అధికారులు సమయానికి చేరుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది" అని తెలిపారు. హత్నూర ఎస్ఐ నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోంది. అధికార వర్గాలు ఈ ఘటనపై సవివర విచారణ జరిపి, అనుమతులు లేని పటాకుల నిల్వ , రవాణాపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

# అబ్దుల్ కలాంకు నివాళి




**సదాశివపేట. అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** భవితా కాలేజీలో భారత దేశం యొక్క మిసైల్ మాన్, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలేజ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ బాలరాజు డాక్టర్ కలాం జీవిత చరిత్ర, ఆయన శాస్త్రీయ కృషి, యువతకు అందించిన ప్రేరణ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన కలలు, కృషి, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలాం ప్రసిద్ధ సూక్తులను చదివి, ఆయన కలలు సాకారం చేయడంలో యువత పాత్రపై ప్రసంగాలు చేశారు. చివరగా విద్యార్థులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిస్సేల్ మ్యాన్ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



**నారాయణాఖేడ్ అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** ఖేడ్ పట్టణ మున్సిపల్ కేంద్రం ఆక్సిజన్ పార్క్ లో మిస్సేల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సర్కిల్ వద్ద బుధవారం ఆయన జయంతిని పురస్కరించుకొని ఖేడ్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. మాజీ జడ్పీటీసీ లక్ష్మి బాయ్, రవీందర్ నాయక్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అహిర్, పరుశరామ్, బిఆర్ఎస్ పార్టీ ఖేడ్ టౌన్ అధ్యక్షులు నగేష్ సెట్, ఏపిజె అబ్దుల్ కలం ఫౌండేషన్ చైర్మన్ మొహమ్మద్ నవాబ్ పటేల్, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సహపంక్తి భోజనం చేసిన సబ్ కలెక్టర్ ఉమా హారతి



**నారాయణఖేడ్ అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని బిసి సమీకృత బాలుర హాస్టలను ఆకస్మిక తనికి చేసిన సబ్ కలెక్టర్ ఉమా హారతి హాస్టల్, పరిసరాలు వంటశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తరువాత విద్యార్థులతో కలిసి రాత్రి సహపంక్తి భోజనం చేశారు. హాస్టల్ పరిసరాలను వంటశాలలో పరిశుభ్రత గురించి పరిశీలించి వార్డెన్ కు సూచనాలిస్తూ చుట్టుపక్కల పరిసరాల హాస్టల్ ఆవరణలో వంటలు వండే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం తాగునీరు అందించాలని ఆమె వార్డెన్ ను సూచించారు.



# శివశక్తి మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**రాయికోడ్, అక్టోబర్ 15 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల శివశక్తి కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,హనుమాన్ మందిరంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు అధ్యక్షతన జహీరాబాద్ శివశక్తి ఉపాధ్యక్షుడు వెంకటేశం సమక్షంలో ఎన్నుకున్న రాయికోడ్ మండల కమిటీ అధ్యక్షుడిగా సిరూర్ గ్రామస్థుడు గణేష్, ఉపాధ్యక్షుడిగా పి.తుకారం(అల్లాపూర్),ప్రధాన కార్యదర్శిగా ఎ.బస్వరాజ్(ఇటికేపల్లి), కార్యదర్శులుగా శివశంకర్(రాయికోడ్), ప్రభు(మహాబాత్ పూర్),ఐ.చంద్రకాంత్ (రాయికోడ్), ట్రెజరర్ గా ఎం. దుర్గయ్య (మహ్మదాపూర్), సలహాదారులుగా గారెల రవికుమార్, మామిడిపల్లి విశ్వనాథ్, జి.అంజయ్య ను ఎన్నుకున్నారు.




# జాతి నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

- యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి
- ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరము

**పటాన్ చెరు, అక్టోబర్ 15, (సిరి న్యూస్)** : జాతి నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని యువ నాయకులు ఎం.హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మహిళా డిగ్రీ కళాశాల బేగంపేట హైదరాబాద్ జాతీయ సేవా పథకం చైర్మన్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె పద్మావతి, యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీ.నరసింహులు, యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.మధుకర్ రావుల ఆధ్వర్యంలో ఏడవ రోజు ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరము ముగిసింది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఐనోల్ మండల పరిషత్ ప్రాథమిక ఆవరణలో బుధవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశ ఉన్నతమైనదని, ఇటువంటి ఎన్ఎస్ఎస్ శిబిరాలకు హాజరు కావడం వల్ల గ్రామీణ ప్రాంత సమస్యల పట్ల అవగాహనతో సమాజాభివృద్ధికి, సామాజిక మార్పునకు జ్ఞాన సముపార్జనకు ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు. ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చినందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రమీల మాట్లాడుతూ.. విద్యార్థులు సేవా దృక్పథం ఆలవర్చుకోవడం వల్ల తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని సూచించారు. పెద్ద కంజర్ల జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు సంగ్మెట్టి మాట్లాడుతూ.. విద్యార్థులు కఠిన శ్రమ ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని, అందుకు ఇటువంటి కార్యక్రమాలు దోదపడతాయని చెప్పారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజం పట్ల దేశం పట్ల అభిమానంతో జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామ పెద్దలు, మహిళలు, యువకులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# చలో రాజ్ భవన్‌ను జయప్రదం చేయండి




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 15 (సిరి న్యూస్)** : బీసీ రిజర్వేషన్లపై కేంద్ర బిజెపి ప్రభు త్వం వెంటనే చట్టం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్స్ కోసం ఈ నెల 17న చలో రాజ్‌భవన్ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు సంగారెడ్డి కేకే భవన్ జరిగిన సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని అన్నారు. బీజేపీ పార్టీ నాయకు లు, ఎంఎల్ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్న ర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా, బీసీలకు రిజ ర్వేషన్లు అమలు కాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్న టున్నదని అన్నారు. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదాపడ్డాయన్నారు. ఈ నెల 17న చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మాణిక్యం, నాయకులు రమేష్ గౌడ్, జంగా గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మంతరావు పేటలో ఏపీజే అబ్దుల్ కలాం ప్రేరణ కార్యక్రమం



**నారాయణఖేడ్ అక్టోబర్ 15 (సిరి న్యూస్)** : ఖేడ్ మండల్ హనుమంతరావు పేటలో బంగారు తల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం హన్మంతరావుపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకుని దేశానికి ఆయన అందించిన సేవలు, మరువలేనిది అన్నారు. ఆయన స్ఫూర్తిదాయక జీవితం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అబ్దుల్ కలాం ఆలోచనలను తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుండ్లిక్, ఉపాధ్యాయులు వెంకట్రావు, భగవాన్ దాస్, విజయకుమార్, దేవి సింగ్, శ్రీకాంత్, దేవి సింగ్, సంజీవ్, అంజయ్య, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సంటి భవజ్ఞ



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 15 (సిరి న్యూస్)** : సిద్దిపేట్ జిల్లా ప్రజ్ఞాపూర్ లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ అండర్ 14 గర్ల్స్ విభాగంలో నిర్వహించిన టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ లో సంగారెడ్డి జిల్లా తరపున రాష్ట్రస్థాయికి ఆడడానికి ఎంపికైన సంటి భవజ్ఞకి, ఎస్జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, శ్రీ అక్షయ విద్యాలయం ప్రిన్సిపల్ సుధాకర్ జోషి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన పూజారి వైష్ణవి



**ఆందోల్ అక్టోబర్ 15 (సిరిన్యూస్)** : ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆందోల్ గ్రామ నివాసి పూజారి వైష్ణవి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో నిర్వహించిన 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ అండర్ 14 గర్ల్స్ విభాగంలో నిర్వహించిన టోర్నమెంట్ సెలక్షన్ లో సంగారెడ్డి జిల్లా తరఫున రాష్ట్రస్థాయికి వాలీబాల్ ఆడడానికి పూజారి వైష్ణవి ఎంపికైంది. అంతేకాకుండా వైష్ణవి తల్లిదండ్రులు పూజారి శ్యామల, పూజారి శ్రీనివాస్ వారి కూతురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ దేవిదాస్, పి డి కృష్ణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ పేట యువ నాయకులు

- సాయితేజ పాటిల్, అభిషేక్ పాటిలను అభినందించిన హరీష్ రావు



**సదాశివపేట. అక్టోబర్ 15 (సిరి న్యూస్)** : హైదరాబాదులోని హరీష్ రావు నివాసంలో సదాశివపేట టిఆర్ఎస్ యువనాయకులు సాయి తేజ పాటిల్ , అభిషేక్ పాటిల్ ఆధ్వర్యంలో హరీష్ రావును కలిసి శాలువా వేసి, పుష్పగుచ్ఛం తో దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి తేజ అభిషేక్ లు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో ముందుండాలని, నేటి యువకులే రేపటి యువ నాయకులుగా రాజకీయాల్లో ఎదగాలని, సమాజ సేవలో ముందుండాలని హరీష్ రావు ప్రశంసించారన్నారు. ఈ కార్యక్రమంలో శరత్, గణేష్, మోసిన్, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేతకీ ఆలయంలో పూజలు



**ఝరాసంగం అక్టోబర్ 15 (సిరి న్యూస్)** : జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్‌సీఎ) సెక్రెటరి సౌజన్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితాకుమారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారిలు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన శివలింగానికి అభిషేకం నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయ కమిటి చైర్మన్ చంద్రశేఖర్ శాలువా పూలమాలతో సన్మానించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.